


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 24 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6




# నేలకొండపల్లికి మున్సిపాలిటీ హోదా దక్కేనా..?

గత చరిత్ర వైభవానికి గుర్తింపు ఇస్తారా...?

- నేలకొండపల్లి వెనుక బాటుకు రాజకీయ కారణాలు..!
- పదవుల పందేరంలో గుర్తింపు దక్కని నేల కొండపల్లి...?



"ఖమ్మం జిల్లా కేంద్రానికి కేవలం 24 కిలోమీటర్ల దూరంలోని ఘన చరిత్ర కలిగిన నేలకొండపల్లి మండల కేంద్రం నేటికీ మున్సిపాలిటీకి అవకాశం ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ గానే కొన సాగుతున్నది పాలకులు మారినప్పటికీ అనుకున్న రీతిలో అభివృద్ధి జరగక పోవడం గుర్తింపు తగ్గక పోవడం విశేషం."

● నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

2 లో..



## కల్లూరు మండల గణేష్ ఉత్సవాల కమిటీలకు పోలీస్ శాఖ సూచనలు



3 లో...

## కేంద్రం ఇచ్చిన యూరియాలో మిగులు యూరియా చోరీ చేసింది ఎవరు



5 లో...

## విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశం

అనుదీప్ దురిశెట్టి



- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు
- మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం
- విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం
- స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలను తిలకించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక విద్యార్థుల్లో అభిరుచి,ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ,

మిగతా 2 లో...



- క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ
- బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడీపేలా చర్యలు
- బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు

## పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు.బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే

మిగతా 2 లో...

# నేలకొండపల్లికి మున్సిపాలిటీ హోదా దక్కేనా..?

- గత చరిత్ర వైభవానికి గుర్తింపు ఇస్తారా...?
- నేలకొండపల్లి వెనుకబాటుకు రాజకీయ కారణాలు..!
- పదవుల పందేరంలో గుర్తింపు దక్కని నేలకొండపల్లి...?

**నేలకొండపల్లి, ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా కేంద్రానికి కేవలం 24 కిలోమీటర్ల దూరంలోని ఘన చరిత్ర కలిగిన నేలకొండపల్లి మండల కేంద్రం నేటికీ మున్సిపాలిటీకి అవకాశం ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ గానే కొనసాగుతున్నది పాలకులు మారినప్పటికీ అనుకున్న రీతిలో అభివృద్ధి జరగకపోవడం గుర్తింపు తగ్గకపోవడం విశేషం.

మండల కేంద్రం రెండు మూడు కిలోమీటర్ల దూరంలో పలు గ్రామాలు మున్సిపాలిటీకి అవకాశం ఉన్నప్పటికీ సర్పంచి ఎంపీటీసీ అనే పదవుల పందేరంలో చరిత్ర కలిగిన నేలకొండపల్లి వెనుకబాటుకు గురవుతుందని నాడు అంతే జరిగింది నేడు అంతే జరుగుతోందని పలువురు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రానికి సమీపంలో అనాసాగరం కొత్త కొత్తూరు తిరుమలాపురం తండా అనంత నగర్ కోరట్ల గూడెం గ్రామాలు ఉన్నప్పటికీ మున్సిపాలిటీకి అవకాశమున్న ఆ దిశగా పాలకులకు మదిలో ఆలోచన ఉన్నప్పటికీ ఆచరణ సాధ్యం కావటం లేదని తెలుస్తోంది. మున్సిపాలిటీగా రూపాంతరం చెందితే కేంద్ర నిధులు కూడా వచ్చే అవకాశం ఉన్నదని మహనీయులు చరిత్ర కలిగిన నేలకొండపల్లి స్వరూపం పూర్తిగా మారే అవకాశం ఉందని పరిశీలకులు అంటుండగా కొందరు ద్వితీయ తృతీయ నేతల మదిలో మాత్రం అది లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా అవకాశం ఉన్నప్పటికీ నేలకొండపల్లి మున్సిపాలిటీగా రూపాంతరం చెందలేకపోతోంది. వనరులు ఉన్నాయి కానీ పాలకుల మదిలో మెదులుతున్న ఆ దిశగా అడుగులు పడటం లేదని తెలుస్తోంది.భక్త రామదాసు జన్మస్థలం బౌద్ధ క్షేత్రం నేలకొండపల్లిలోని చెరువులు పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది ఒక వైపున ఖమ్మం కోదాడ ప్రధాన హైవే రహదారి నేల కొండపల్లి పరిసర ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వెంచర్లు మున్సిపాలిటీ కి తగిన వాతావరణం సదుపాయాలు ఉన్నాయని అధికారులు కొందరు అంచనా వేస్తున్నారు. నేలకొండపల్లి చరిత్రను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తొలి విడతగా సుమారు రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు సమాచారం.నేలకొండపల్లి ప్రాంతానికి ఉన్న చారిత్రక నేపథ్యంలో మున్సిపాలిటీగా రూపాంతరం చెందాల్సిన అవసరం ఉన్నదని ప్రజలు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది చుట్టూ ఉన్న 12 కిలోమీటర్లను ప్రాతిపదికగా తీసుకొని ఆ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన సంగతి తెలిసిందే.

## విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశం






(మొదటి పేజీ తరువాయి...)

ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.శనివారం, నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం,సంగీతం,పలు గీతాలు,గేయాలాపన,ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి,పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హోంవర్క్ బరువును తగ్గించి,ఆటపాటలు,క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు,ప్రభుత్వ కార్యాలయాల సందర్శన,సైన్స్ ప్రయోగాలు,విద్యపై స్కిట్ ,పతంగుల తయారీ,అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బేస్డ్ లెర్నింగ్ ,ఆటలు,సంగీతం,నృత్యం,కళలు,ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు.విద్యార్థులు తమ ఉత్తమ రచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తిగా పాల్గొంటారని, సెలవుదినానికి ముందు రోజు విద్యార్థులు సంతోషంగా ఉండటం చాలా బాగుంటుందని అన్నారు.సమూహంగా నైపుణ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి నెలలో నాలుగో శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లెస్ డే గా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పండుగలు,సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కలెక్టర్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి,పర్యావరణ హిత మట్టి గణపతులకు ప్రాధాన్యమిద్దామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.కలెక్టర్ సందర్శన సమయంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.




## కేంద్ర,రాష్ట్ర పాలకులకు పట్టని రైతుల యూరియా కష్టాలు.

- సీపీఐ(ఎం) నాయకుడు పొంతు రాంబాబు.



**కారేపల్లి, ఆగస్టు 23, ప్రజా జ్యోతి :** రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వివక్షత, ముందుచూపులేని రాష్ట్ర ప్రభుత్వ చేతలతో రైతులు ఘోస పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు. శనివారం సింగరేణి మండలం పాటిమీదిగుంపులో మాజీ సర్పంచ్ అమరజీని కరపటి రాములు 12 వ వర్ధంతి నిర్వహించారు. పార్టీ పతాకాన్ని కరపటి సీతారాములు అవిష్కరించారు. ఈసందర్భంగా దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ యూరియా కొరత కు బాధ్యులు మీరంటే మీరని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆరోపించుకుంటూ రైతులను పట్టించుకోవటం లేదన్నారు. రైతులు చేలు పనులు పక్కన పెట్టి యూరియా కోసం తెల్లవార్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరాపై రైతులకు సరైన సమాచారం ఇవ్వక పోవటంతో రైతులలో అసహానం పెరిగి స్వచ్ఛంధంగా రోడ్డెక్కుతున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమరులైన కరపటి రాములు వంటి త్యాగధనుల స్ఫూర్తిపోరాటాలకు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. కరపటి రాములు కుటుంబం పార్టీకి బలమైన శక్తిగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, వల్లేబోయిన కొండలరావు, యనమనగండ్ల రవిబాబు, సురభాక సర్వయ్య, మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి, నాయకులు కరపటి లక్ష్మయ్య, మన్నెం బ్రహ్మయ్య, ధరావత్ రవికుమార్, బచ్చల వెంకన్న, బచ్చల బుజ్జమ్మ, ధరావత్ సరిత, అంగడి వెంకన్న, ధరావత్ లాలు, ఈసం వీరస్వామి, భూక్య శ్రీను,వెంకటేష్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్లు లో రాగి దొంగిలించి అమ్ముతున్న 6 గురు వ్యక్తులు అరెస్టు



**రఘునాథపాలెం, ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలం మరియు అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ఈ ముఠా సభ్యులు వారి వద్ద నుండి 100 కేజీల రాగి, 20, 000 వేలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై నరేష్, ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)

జరుగుతుందని అన్నారు.బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.కూరగాయల మార్కెట్ల సందర్శన,సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన,వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా,ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు.బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం,నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ,ఉపాధ్యాయులు ఏ. రమాదేవి,డోరిస్, శైలజ,మాధవి,దాస్,వెంకటేశ్వర్లు నగేష్,నాగులు,పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్,విద్యార్థినీ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి సైకిలింగ్, తొక్కిన, వ్యాయామ ఉపాధ్యాయురాలు కే అన్నపూర్ణ





**నేలకొండపల్లి , ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేల కొండ ప ల్లి మండలం బోదులబండ గ్రామం సైకిల్ తోక్కటం వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు విద్యార్థులతో పాటు.సైకిల్ తొక్కిన వ్యాయమ ఉపాధ్యాయురాలు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినులకు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సైకిల్ అందించారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని.ఆ పాఠశాల వ్యాయమ, ఉపాధ్యాయురాలు కె.అన్నపూర్ణ విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు వారితో పాటే సైకిల్ తొక్కారు.బోదులబండ నుంచి నేలకొండపల్లి వరకు సైకిల్ తొక్కుతూ విద్యార్థినులకు అవగాహన కల్పించారు.టీచర్ విద్యార్థినులతో పాటు సైకిల్ నేలకొండపల్లి సైకిల్ తొక్కారు. బోదులబండ నుంచి నేలకొండపల్లి వరకు సైకిల్ తొక్కుతూ విద్యార్థినులకు అవగాహన కల్పించారు.టీచర్ విద్యార్థినులతో పాటు సైకిల్ పై నేలకొండపల్లి కి 'చేరుకున్న వ్యాయమ ఉపాధ్యాయురాలు ను పలువురు,అభినందించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.విద్యార్థినులకు సైకిల్స్ అందించిన మంత్రి శ్రీనివాస రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కల్లూరు మండల గణేష్ ఉత్సవాల కమిటీలకు పోలీస్ శాఖ సూచనలు

- గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీల సభ్యులదే పూర్తి బాధ్యత
- ఉత్సవ కమిటీలకు పలు సూచనలు చేసిన కల్లూరు ఎస్సై డి హరిత.



**కల్లూరు ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** కల్లూరు మండలం లో ఈ నెల 27 న జరగనున్న వినాయక చవితి సందర్భంగా శనివారం కల్లూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరు మండలం లోని గణేష్ ఉత్సవ కమిటీలతో ఎస్సై డి హరిత సమావేశం నిర్వహించారు. కల్లూరు పట్టణం మరియు గ్రామాల్లో నిర్వహించబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కమిటీలకు పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే సభ్యులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి ప్రభుత్వం నిర్దేశించిన అనుమతులు పొందాలన్నారు.ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు మొదలుకొని విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జనం, వరకు పూర్తి బాధ్యతలు ఉత్సవ కమిటీల సభ్యుల దేనని, విగ్రహాల ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు మరియు ట్రాఫిక్ కు ఎటువంటి చూడాలి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇతర మతాల ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి అన్నారు. మండపానికి వచ్చే భక్తులకు, అన్నదాన సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా క్యూ లైన్ బారికేళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు కరెంటు సర్క్యూట్స్ తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊరేగింపు, నిమజ్జనం చేయు సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించడం చేయరాదని ఏ విధమైన గొడవలు జరిగిన పూర్తి బాధ్యత కమిటీ సభ్యులు వహించాలని తెలిపారు, గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించుకోవలని పోలీస్ శాఖ కు ప్రజలు ఉత్సవ కమిటీలు సహకరించాలని ఎస్సై డి.హరిత తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- గ్రామాల్లో సమస్యలపై తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు
- స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం
- పాల్గొన్న బీజేపీ జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్.





**బోనకల్,ఆగస్టు 23,(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలోపేతం,కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమల జాప్యంపై మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమ్మేళనం శనివారం బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ హాజరయ్యారు, ముందుగా మండల వ్యాప్తంగా గ్రామల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై మండల తహసీల్దార్ మద్దెల రమాదేవికి మండల పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు సూచనలను స్థానిక నాయకులకు దిశా నిర్దేశం చేశారు,అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పక్కా గృహాలు అనర్హులను అర్హులుగా ప్రకటిస్తున్నారని నిజమైన లబ్ధిదారులు అనేక మంది ఇండ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రజాధనంతో నిర్వర్తించే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించాలి కానీ ఆర్థికంగా ఉన్నత వర్గాలకు కాదని ఆయన అభిప్రాయపడ్డారు,ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు,రైతుబంధు 15వేలు ఇస్తామని 12వేలకు కుదించి మాట తప్పడం,2 లక్షల రుణమాఫీ పూర్తిస్తాయిలో చేయకపోవడం,కౌలు రైతులకు ఆర్థిక సహాయం,ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12వేలు,వివాహానికి తులం బంగారం,ప్రతి నెలకు మహిళలకు 2500 ఇస్తామన్నా హామీలన్నీ నెరవేర్చడం లేదని తెలిపారు,గద్దెనెక్కేవరకు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం తుంగలో తొక్కిందనడానికి నిర్లక్ష్య వైఖరికి తార్కానంగా అభివర్ణించారు,పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ముగిసి 18 నెలలు గడుస్తున్న పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయని తెలిపారు,తద్వారా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సీజనల్ వ్యాధులు,జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక,జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,బిజెపి సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి,యువమోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరుశురాం,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాం,కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు దొంతిబోయిన సురేష్,మండల నాయకులు మరిది రామారావు,ప్రవీణ్,బెజవాడ నాగరాజు కార్యకర్తలు ఉన్నారు.

# చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- సెక్టోరియల్ ఆఫీసర్ రామకృష్ణ



**బోనకల్,ఆగస్టు 23,(ప్రజాజ్యోతి):** మండల వనరుల కేంద్రంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని శనివారం జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ (సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్) రామకృష్ణ సందర్శించారు.మండలంలో ఆధార్ లేని విద్యార్థులందరికీ వెంటనే ఆధార్ నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని తల్లి దండ్రులు వారి పిల్లల కొరకు వినియోగించుకోవాలని కోరారు.ఆయన వెంట మండల విద్యాధికారి దామాల పుల్లయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో యంఆర్సి సిబ్బంది,సిఆర్పిలు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోండి

- పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి
- గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమస్యలపై వినపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు .



**బోనకల్,ఆగస్టు 23,(ప్రజాజ్యోతి):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తలుపుల రాముకి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు,పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.చాలా రోజుల నుంచి డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థలు ఉండడంతో దోమలు బెడద ఎక్కువగా ఉందనీ,తద్వారా గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించాలాన్నారు,నీటి నిల్వ ఉన్నప్రాంతాల్లో నీటిని తొలగిస్తూ,ఆయిల్ బాల్స్ ,స్ప్రేయింగ్,ఫాగింగ్ నిర్వహించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం పార్టీ శాఖ అధ్యక్షులు పెద్దపోలు రామారావు,దొంతిబోయిన వెంకన్న నరసయ్య,యనమద్ది సురేష్,పెద్దప్రోలు వీరభద్రం,పవన్,పుల్లారావు తదితరులు ఉన్నారు.

# కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- సందడి చేసిన విద్యార్థులు.




**పాలేరు ఆర్సీ ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు ఆటపాటలతో స్వాగతం పలికారు. ఆటపాటలతో విద్యార్థులు ఆటపాటలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వీరభద్రరావు మాట్లాడుతూ... చదువుతోనే మంచి భవిష్యత్తు ఉందన్నారు. క్రమశిక్షణతో కూడిన చదువులు నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరభద్రరావు సన్మానించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ సెకండ్ ఇయర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మంచి మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించాలని సూచించారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు వారి మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రరావు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆశించారు. విద్యార్థి ఈ వయసులో కష్టపడి చదవాలని, ఫలితంగా ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. అది మీకు మీ కన్న తల్లిదండ్రులకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని మాదాసు ఉపేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రజా పరిషత్ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

- టీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్.



**తల్లాడ, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ 11వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా టీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మానుకొండ కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన క్రైస్తవ పాస్టర్ లందరికీ, టీసీసి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వార్షికోత్సవం సంఘంలో ప్రత్యేక స్ఫూర్తిని నింపిందని అన్నారు. క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. రాష్ట్రంలోని ఏ జిల్లాలోనైనా ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మట్టా దయానంద్ కి, ఇతర ప్రముఖులకి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. టిసిసి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డేవిడ్ సుదర్శనం ఆధ్వర్యంలో మును ముందు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కిరణ్ కుమార్ వెల్లడించారు.

## గ్రామాల్లోఅభివృద్ధి చేసింది కేంద్ర ప్రభుత్వ నిధులతోటే

- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళ నాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి .



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంగ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతోటే పనుల జరిగితే వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వారి నిధుల తో అభివృద్ధి చేసినట్టు వట్టి గొప్పలుతో గ్రామాల్లో పనుల జాతర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకం మొదలుపెట్టింది.గ్రామ పంచాయితీలలో బ్లీచింగ్ పౌడర్ కి కూడా డబ్బులు లేవు,పారిశుధ్య కార్మికులకు జీతాలు లేవు, గ్రామాభివృద్ధి కొరకు 19 నెలలు గా రాష్ట్ర ప్రభుత్వం తరఫు,నుండి ఒక్క రూపాయి కూడా మంజూరు చేసింది లేదు.కానీ ₹2200 కోట్లతో పనుల జాతర అంట.పేపర్లలో వార్తల్లో పేర్లు వేపించుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం,పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ ఈ డ్రామాకు తెర లేపారు తప్ప ప్రజల బాగు కొరకు కాదు.ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు 10 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎంపీ లు ఇద్దరుఎమ్మెల్సీలు,అనేక మంది కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నా కూడా అభివృద్ధి చేసింది ఏమీ లేదు అని ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి మొత్తం కేంద్ర ప్రభుత్వం నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి మాత్రమే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కు స్థానిక సంస్థల ఎన్నికల పెట్టే దమ్ములేదు అని అన్నారు.ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.కర్నాటక మరియు తమిళనాడు రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు.

## పీడిత ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవయోధుడు సురవరం

- సీపీఎం సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్ రావు.



**తల్లాడ, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి ):**సమాజంలో పీడిత ప్రజల అభ్యున్నత కోసం కృషిచేసినవిప్లవ ధృవతార, కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు కొనియాడారు. సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఆయన మాట్లాడుతూ పోరాటాల నేత మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటన్నారు. అనునిత్యం కార్మికులు, రైతులు, యువజనలు, కూలీలు, మహిళలు మధ్యతరగతి, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించారని గుర్తు చేశారు. ఎర్ర జెండా పట్ల ఆయనకున్న నిబద్ధత, క్రమశిక్షణ, ధైర్యశాలి పోరాటాలు మార్గదర్శకంగా స్ఫూర్తిని ఇస్తాయని అన్నారు.

## స్తంభాద్రి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా ఎర్నేని రామారావు కు శుభాకాంక్షలు

- భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక స్తంభాద్రి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఖమ్మం చైర్మన్ గా నియమితులైన ఎర్నేని రామారావు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ స్తంభాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కో ఆప్షన్ సభ్యులు గల్లా సత్యనారాయణ ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ స్తంభాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ని ప్రారంభించి ఖమ్మం జిల్లా ప్రజల యొక్క నమ్మకాన్ని చూరగొని అంచలంచలుగా ఎదుగుతూ శనివారం ఖమ్మం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్తంభాద్రి బ్యాంకు ను అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న ఎర్నేని రామారావు బ్యాంకు చైర్మన్గా మరొకసారి నియమితులు కావటం శుభపరిణామం అని నేతృత్వంలో బ్యాంకు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరం ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు దేశం అంతటా అంతరిక్ష దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు అంతరిక్ష దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, పోటీలను నిర్వహించడం జరిగింది. విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ–ఇస్రో ప్రపంచంలోనే అత్యంత ప్రముఖమైన సంస్థగా ఎదిగిందని సుమారు 104 ఉపగ్రహాలను ఒకేసారి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగేంత గొప్ప సంస్థగా ఎదిగిందని కొనియాడారు చంద్రయాన్ 3 విజయవంతం అవడంతో ప్రపంచంలోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యుత్తమ సంస్థగా గుర్తింపబడిందని ఆయన కొనియాడారు.

పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఎదిగిందని దీనితో భారత ప్రజల అందరూ ప్రపంచం ముందు అత్యంత గర్వోత్సాహాలతో తలెత్తుకు నిలబడినారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రావణ అమావాస్య సందర్బంగా గో దాణా వితరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**శనివారం శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రావణమాస బహుళ అమావాస్య శనివారం తో కూడిన విశేషమైన,ప్రత్యేకత కలిగిన శ్రావణమాసం చివరి రోజు తిథి సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన రూ.62,000=00 విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల మరియు శ్రీ లక్ష్మీ రంగనాథ గోశాలల వారికీ బెల్లం, పచ్చిగడ్డి కట్టలు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేయడమైనది.ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, సుంకర యెల్లారావు,పులిపాటి సంపత్, పెనుగొండ సాయికుమార్, వంగవీటి నవీన్,చల్లా రమేష్, వంగవేటి శ్రీనివాసరావు, మోతుకూరి భద్రయ్య, వేముల కృష్ణారావు,మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వర రావు, ఇద్దెగాని నాగేశ్వరావు,తదితరులతో పాటు గోశాల భాద్యులు కేసా హనుమంతరావు, చైన్ సింగ్ రాజపురోహిత్, శ్రీ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు గార్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు,దాతలందరకు,గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ,శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్సులు అందించినారు.

## కమ్యూనిస్టు దిగ్గజం సురవరం మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం, సీపీఐ మాజీ ప్రధాన జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసి..వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని..భగవంతుడిని ప్రార్థించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయస్థాయి నేతగా ఎదిగారని, గతంలో నల్గొండ ఎంపీగా ప్రజా సేవ చేశారని, వామపక్ష ఉద్యమాలు, ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని సేవలను స్మరించుకున్నారు.

## తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే

- ప్రత్యేక అతిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు.



**తిరుమలాయపాలెం, ఆగస్టు 23, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకల్చరల్, లిటరరీ, మోడల్ మేకింగ్, క్లే మోడలింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, క్విజ్ తదితర పోటీలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నిర్వహించారు. ప్రత్యేకంగా పురాతన వివిధ దేశాల నాణేల ప్రదర్శన కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాలను తిలకించి, విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలలో విద్యార్థులందరూ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నరేందర్,పెసర ప్రభాకర్ రెడ్డి, కట్ట శ్రీనివాసరావు, శేషఫణి, జెబీసీ ప్రసాద్, శోభన, విజయలక్ష్మి , శ్యామ్ కుమార్, హనుమంతు, హమీద్, జాన్బి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండలంలో ప్రభుత్వ స్కూల్స్ లో నో బ్యాగ్స్ డే విజయవంతం

**పాలేరు ఆర్సీ ఆగస్టు23 ప్రజా జ్యోతి:** మండలంలోని శనివారం నాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నో బాక్స్ డే కార్యక్రమం నిర్వహించారు( విద్యార్థులు ఎవరు బ్యాగ్స్ లలో పాఠ్యపుస్తకాలు తో రాకుండా ఖాళీ చేతులతో రావడం ) ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు ఈ నో బ్యాక్ డే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చేగమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ నో బ్యాగ్స్ డేకార్యక్రమం ప్రతినెల నా లుగవ శనివారం నిర్వహిస్తారు అని చేగొమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ తెలిపారు. పాఠశాల విద్యార్థులకు మానసిక ఒత్తిడి కి గురి కా కుండా ఆట,పాటలు ఇంకా వారిలో దాగివున్న వివిధ రకాల ప్రతిభను వెలికి తీ సే కార్యక్రమాలు ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# కల్లూరు మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

- మున్సిపాలిటీ అధికారుల నామమాత్ర చర్యలు



**కల్లూరు ఆగస్టు 23 ప్రజా జ్యోతి:** కల్లూరు పట్టణంలో జాతీయ రహదారి ఇరువైపులా అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు అధికారుల అండదండలతో అక్రమ కట్టడాలు విస్తృతంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి అని సీనియర్ సిటిజన్ కొల్లి అశోక్ కుమార్ చౌదరి కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు లిఖితపూర్వకంగా వినతిపత్రాన్ని అందించారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీ లోని జాతీయ రహదారికి ఇరువైపులా అక్రమ నిర్మాణాలకు చోటు చేసుకుంటున్నాయని గతంలో గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు వన్ ప్లస్ వన్ బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఉండగా దానిని అదునుగా చూసుకొని ఇష్టా రీతిగా ఆరంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని దాని ద్వారా భవనాలలో జరగరాని సంఘటనలు ఏర్పడినప్పుడు ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడమే కాక కల్లూరు పట్టణ వ్యాప్తంగా భారీ ప్రమాదాలు చోటు చేసుకునే విధంగా కట్టడాలు నిర్మాణాలు చేపడుతున్నారని ఫైర్ ఇంజన్ సైతం వెళ్ళలేని పరిస్థితి అధికారుల సైతం వెళ్లి ప్రమాదాలను నివారించే పరిస్థితి లేకుండా భారీ స్థాయిలో బిల్డింగులు నిర్మాణాలను చేపడుతున్నారని ఇదేమని ప్రశ్నిస్తుంటే ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి బనాయిస్తూ జైలు పాలకు పాల్పడుతున్నారని డబ్బుందన్న అహంకార భావనతో అధికారులను కొనుగోలు చేసే పద్ధతులు ముడుపులు ముట్టజెప్పి ఇష్టారీతిగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని చుట్టూ పట్టాలతో కట్టి బిల్డింగులను పూర్తి చేసి రంగుల రూపాన హంగులు మారుస్తూ అక్రమ నిర్మాణాలను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారని వీటిపై ఉన్నత స్థాయి అధికారులు నివేదికలు లేకుండా అనుమతులు లేకుండా తమకున్న రాజకీయ అండదండలతో నిర్మాణాలను కల్లూరు పట్టణంలో చోటు చేసుకుంటున్నాయి ఇట్టి వారిపై రానున్న కాలంలో ముప్పు వాటిల్లకుండా వీరు చేస్తున్న అక్రమాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు తమ చర్యలు తీసుకోవాలని ప్రశ్నించే వారిని గొంతు నొక్కేసే విధంగా డబ్బుతో అధికారులను కొనుగోలు చేసే ప్రయత్నాలలో ఉన్నారని ఇట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. జరుగుతున్న నిర్మాణాలపై అన్న సందేహం సామాన్యులకు సైతం కల్లూరు మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పకనే చెప్పొచ్చు అయితే ఇదంతా కల్లూరు మున్సిపాలిటీలో అధికారులకు తెలియకుండా జరుగుతుందా.? ఎందుకంటే సదరు మున్సిపాలిటీలో అధికారులు నోటీసులు సైతం ఇచ్చి ఉన్నారు అయినప్పటికీ అధికారుల నోటీసులు లెక్క చేయక ఓవైపు నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగుతుంటే మున్సిపాలిటీ అధికారులు మాత్రం నోటీసులు ఇవ్వడంలో మా పని అయిపోయిందని అన్నట్లు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారుతుంది. మున్సిపాలిటీలో ప్రధాన రహదారి వెంట మొదలుకొని కాలనీలో సైడ్ కాలువల అక్రమం డ్రైనేజీల పై కట్టడాలు అధికారులు చర్యలు తీసుకోవడం లో పూర్తిగా విఫలమవుతున్నారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆ నిర్మాణాల విషయంలో అలసత్వం వహించడం వెనక ప్రధాన కారణం ఏమిటి అనేది తెలియాల్సి ఉంది. ఒక మున్సిపాలిటీ కమిషనర్ కు సర్వాధికారాలను సక్రమంగా వినియోగిస్తే మున్సిపాలిటీలో ఎటువంటి సమస్యలు ప్రమాదాలు తలెత్తకుండా అక్రమ నిర్మాణాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపాలిటీ పాలన కొనసాగించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అందరూ విరుద్ధంగా కల్లూరు మున్సిపాలిటీలో అధికారి ముందు తీసుకోవాల్సిన చర్యలు మాత్రం నామ మాత్రంగా ఉంటున్నాయి అని మున్సిపాలిటీలోని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# కేంద్రం ఇచ్చిన యూరియాలో మిగులు యూరియా చోరీ చేసింది ఎవరు

- బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు



**కల్లూరు ఆగస్టు 23 ప్రజా జ్యోతి:** బిజెపి పాలిత రాష్ట్రాలకు ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్రానికి గత పది సంవత్సరాలుగా కేంద్రం నుంచి అందించే యూరియాలో తొమ్మిది లక్షల టన్నుల మిగులు యూరియాను చోరీ చేసింది ఎవరు?అని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. కల్లూరు పట్టణంలో మండల బిజెపి అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, బైక్ ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో లేని యూరియా కొరత ఇప్పుడు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇచ్చిన యూరియాలో వినియోగించగా మిగిలిన 9 లక్షల టన్నుల యూరియా పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందని ప్రచారం నిర్వహిస్తున్న దాంట్లో వాస్తవం లేదని అన్నారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి దారి మళ్లిన యూరియాను గుర్తించి,దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించి తక్షణమే రైతులకు యూరియా అందించాలని అన్నారు. సరియైన సమయంలో అందించలేక పోతే ప్రతి ఎకరాకు 25 వేల చొప్పున రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బిజెపి నాయకులు ప్రభారి కుమిలి, శ్రీనివాస్, తుమ్మలపూడి పుల్లారావు, వెంకట్రా మిరెడ్డి, అప్పారావు,పసుపులేటి సుబ్బారావు, వెంకట్రామయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆనంది నరసింహారావు, రంగు రవి, వంగల శ్రీనివాసరావు, జరకల నాగులు, కల్లేపల్లి భీమరాజు, కృష్ణారెడ్డి, వినయ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి

- ఏసీపీ తిరుపతి రెడ్డి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 23, ప్రజా జ్యోతి :** సామాజిక బాధ్యతతో, పర్యావరణహితంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఖమ్మం ఏసీపీ తిరుపతి రెడ్డి కోరారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం సభను నిర్వహించి మండల వ్యాప్తంగా గణపతి ఉత్సవ కమిటీల వారికి సూచనలు, హెచ్చరికలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగా కుండా శాంతి యుత వాతావరణంలో జరుపుకోని ఆదర్శంగా ఉండాలని సూచించారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు చెప్పిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం కార్యక్రమం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టుకోవద్దని సూచించారు. ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసులు నిరంతరం గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యుట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరు కలిసిమెలిసి పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. భద్రతలో భాగంగా, ప్రతి గణేష్ మండపం వద్ద, తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోలీసు వారి సూచనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్, ఎంపీడీఓ షేక్.సిలార్ సాహెబ్, అదనపు ఎస్సై రామలింగారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు. గణేష్ మండపాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై సమావేశం

- ప్రజలు శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి
- బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న .



బోనకల్, ఆగస్టు 23, (ప్రజాజ్యోతి ): గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని ఎస్సై పొదిలి వెంకన్న సూచించారు. మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం గణేశ్ మండపాల నిర్వాహకుల, డిజే సౌండ్ సిస్టమ్ నిర్వాహకులు, ఆయా గ్రామాల పెద్ద మనుషులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై పొదిలి వెంకన్న మాట్లాడుతూ మండ పం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని తెలిపారు. డీజేలు నిషిద్ధమని పేర్కొన్నారు. పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. నిర్వాహకులతో మాట్లాడి వారికి ఉన్న సందేహాలను తీర్చారు. గణేష్ ఉత్సవ్ యాప్ ద్వారా అనుమతులు పొందే విధానంపై అవగాహన కల్పించారు.

# బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో పల్లె నిద్ర

- హాజరైన రాష్ట్ర నాయకులు ఈవి రమేష్



**తల్లాడ, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి ):** తల్లాడ మండలంలోని కలకోడిమ, బసవపురం, కుర్నవల్లి గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు మహిళ సంఘాలను కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుల ఎదుర్కొంటున్న యూరియా, గ్రామంలో ఉన్నటువంటి పారిశుద్ధ్యం దోమలు నివారణ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎదుర్కొన్నటువంటి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎంపీడీవో సురేష్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్, పేరిక కిరణ్, సంగీతం సాయిచంద్, పులి వెంకటేశ్వర్లు, ఉద్దగిరి రామారావు, ఆపది వెంకటరామారావు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా రైతు మృతి



**పాలేరు ఆర్సీ ఆగస్టు 23 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి వీరభద్రారెడ్డి (52) శనివారం అనుమానాస్పందంగా మృతిచెందినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్.ఐ నాగరాజు తెలిపారు. వివరాలు. పాలేరు గ్రామానికి చెందిన యడవల్లి వీరభద్రారెడ్డి శనివారం ఉదయం 8 గంటల సమయంలో తన పొలంవద్ద మోటారు ఆన్ చేయ డానికి వెళ్లి, ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బావిలోని ఫుట్ బాల్ దగ్గర విగతజీవిగా ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని సందర్శించి, పోస్టుమార్టం నిమిత్తం దేహాన్ని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. వీరభద్రారెడ్డి కుమారుడు యడవల్లి నిఖిల్ రెడ్డి తన తండ్రి విద్యుత్ షాక్ వల్లగాని, పాముకాటు వల్లగాని, మరే ఇతర కారణంతోనే చనిపోయి ఉంటాడో అని సమగ్రంగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఐ. తెలిపారు.

## మోడల్ పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్, ఏకలవ్య స్కూలు లను తనిఖీ చేసిన ఎంపీ ఓ, ఏవో, ఏఈ.



**కారేపల్లి, ఆగస్టు 23, ప్రజా జ్యోతి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం సింగరేణి మండల ఎంపీ ఓ ఎం రవీంద్రప్రసాద్, ఆర్డబ్ల్యూస్ ఏ ఈ నరేంద్రావు, మోడల్ కళాశాల, వెల్ఫేర్ స్కూళ్లను, ఏకలవ్య స్కూల్ ను మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న భోజన వసతిని, వంట రూము, స్టాక్ రూములను, తరగతి గదులను, ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించే విధానంను పరిశీలించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశానుసారం వేడి వేడి అన్నం వడ్డించాలని, మెనూ ప్రకారం క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత సామాజిక చేరుకోవాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్లు లో రాగి దొంగిలించి అమ్ముతున్న 6 గురు వ్యక్తులు అరెస్టు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలం మరియు అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులురైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ఈ ముఠా సభ్యులువారి వద్ద నుండి 100 కేజీల రాగి, 20, 000 వేలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు.కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై నరేష్, ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారు.

## గంగారం గ్రామాన్ని పరిశీలించిన డాక్టర్ మట్టా,మధుబాబు

**సత్తుపల్లి ఆగస్టు23(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గంగారం గ్రామాన్ని సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం గ్రామ ప్రజల అభివృద్ధి ప్రదాత, ఆరాధ్య దైవం అయిన దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లు శనివారం గ్రామాన్ని పరిశీలించారు. ప్రజలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో, ఆర్ డబ్ల్యుఎస్, పల్లె దావకానా పరిసర ప్రాంతాలను పరిశీలించినారు, కాళీ స్థలాలలో ఏమి చేస్తే బాగుంటుంది, ప్రజలకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉండాలని సమాలోచన చేసినారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపయోగపడటంలో ఏ విధంగా అయినా నా సహాయ సహకారాలు అందిస్తానని, గ్రామాభివృద్ధిలో ముందుంటానని తెలిపారు.



# పాఠశాలల్లో ఉత్సాహంగా 'నో బ్యాగ్ డే

- విద్యార్థుల ఆలోచన విధానంలో మార్పు వస్తుంది
- సృజనాత్మకత కార్యక్రమాలపై ఆసక్తి రేకెత్తించ వచ్చు
- ప్రత్యేకంగా పరిశీలించిన ఎంఈవో బీవీ రామాచారి.





**పాలేరు ఆర్సీ ఆగస్టు 23 ప్రజా జ్యోతి:** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను బయటికి తీసుకురావడానికి, వారిలో నూతన ఆవిష్కరణలకు ఆలోచన రేకెత్తించడానికి మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించడం జరిగిందని ఎంఈవో బీవీ రామాచారి తెలిపారు. విద్యార్థులపై బడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుంచి ప్రతినెల నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను ఉపాధ్యాయుల సారథ్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాలను మండల విద్యాశాఖాధికారి రామాచారి నేలపట్ల, కంసలితండా, లోక్యా తండ, పాలేరు ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులు చేపట్టిన మట్టి వినాయకుల తయారీ, బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, తదితర సృజనాత్మక కార్యక్రమాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవోతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కే.పి.ఆర్ గౌతమ్ పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు





**సత్తుపల్లి ఆగస్టు23(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని స్థానిక కేపిఆర్ గౌతమ్ పాఠశాల నందు విద్యార్థులకు అంతరిక్ష స్వరూపం,శాటిలైట్ విధానం, స్పేస్ స్టేషన్ నమూనా మొదలగు అంశాలపై అవగాహన శనివారం సదస్సు ఏర్పాటు చేశారు . భారత్ నిర్మిస్తున్నటువంటి భారతీయ అంతరిక్ష స్టేషన్ బి.ఏ.ఎస్ వర్కింగ్ నమూనాను పాఠశాల 9వ తరగతి విద్యార్థి భూక్య హనీష్ కుమార్ ప్రాజెక్ట్ రూపంలో ప్రదర్శించినారు. ఈ ప్రదర్శనలో అంతరిక్షంలో పరిశోధనలు చేస్తున్నటు వంటి స్పేస్ స్టేషన్ నమూనా ఏర్పాటు చేసి విద్యార్థులకు దానిపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు చిన్నతనం నుంచి అంతరిక్ష విషయాల పైన ఎంతో ఆసక్తి ఉండడం వలన దీనిపైన పరిశోధనలు మొదలు పెట్టానని, తద్వారానే ఈ ప్రాజెక్టుని రూపొందించినట్లు హనీష్ తెలిపారు.ప్రస్తుతం భారతదేశం తన సొంత స్పేస్ స్టేషన్ అంతరిక్షంలో నెలకొల్పడానికి అన్ని సన్నాహాలు చేస్తుందని,2028 వ సంవత్సరం కల్లా భారత్ కు అంతరిక్షంలో సొంత స్టేషన్ ఏర్పాటు జరగబో తుందని తద్వారా భారతదేశం తన సొంత శక్తితో అంతరిక్షంలో జరుగుతున్నటువంటి మార్పులు ,రహస్యాలు అదేవిధంగా ,సాటిలైట్ వ్యవస్థ భూగ్రహానికి ఏ రకంగా అనుసంధానం చేపడుతుంది దానివల్ల మానవాళికి మరిన్ని ప్రయోజనాలు ఎలా చేకూర్చాలి,అనే అంశాలపై సుదీర్ఘమైనటువంటి చర్చను విద్యార్థుల ముందు ఉంచాడు.ఈ మనవాళ్ళకి సైన్స్ అండ్ టెక్నాలజీ రాబోయే రోజుల్లో అత్యంత ముఖ్యమైన అంశంగా ఉండబోతుంది,కాబట్టి విద్యార్థులు దానిపైన ఎక్కువ ఆలోచన చేయవలసిన అవసరం ఉంది అని తెలిపాడు.ఈ నమూనా తయారు చేయడానికి తనకి సుమారు 2నెలల సమయం పట్టిందని తక్కువ ఖర్చుతో,మనం వాడి పారేసినటువంటి వస్తువులతో ఈ నమూనాన్ని తయారు చేసినట్లు తెలిపాడు. భవిష్యత్తులో తను ఇస్రోకి సేవలు అందించాలని ఆశపడుతున్నట్లు,దానికి అనుగుణంగా కావలసిన సమాచారాన్ని ,విషయాన్ని , అర్హతను పెంచుకుంటు న్నట్లు తెలిపాడు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ప్రారంభించి, ఇటువంటి విద్యార్థి పాఠశాలలో ఉండడం మాకు ఎంతో గర్వకారణం,అని భవిష్యత్తులో భారత శాటిలైట్ మరియు అంతరిక్ష పరిశోధన సంస్థల్లోకి హనిష్ కుమార్ ఎదగాలని ఆకాంక్షించారు,దీని వెనక హనీష్ తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని,ఆర్థికంగా స్థితివంతులు కాకపోయినా కుమారుణ్ణి తనకు నచ్చిన రంగంలో ప్రోత్సహించడానికి స్తోమతకి మించి ఖర్చు పెడుతున్నట్లు, భవిష్యత్తులో ఈ దేశానికి సేవ చేస్తే చాలా సంతోషిస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు23(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో బ్రహ్మకుమారి సమాజ సంఘ సేవ ఆధ్వర్యంలో,విశ్వబంధుత్వ దినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు కాపాడటం కోసం ఉపయోగపడుతుందని, రక్తదానం ప్రాణదానం అని, ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా ముందుకు వచ్చి,రక్త దానాలు చేస్తే సమాజంలో రక్తహీనత గా ఉన్నవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,తోట సుజలారాణి,దూదిపాల్ల రాంబాబు, బ్రహ్మకుమారి సభ్యులు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, దారా కృష్ణారావు,పెనుగొండ రమేష్ లు ఉన్నారు.